## రెక్కీ నిర్వహించి.. పట్టపగలే చోరీ

- నిందితుడిని అరెస్టు చేసి, సొత్తు రికవరీ
- వివరాలు వెల్లడించిన జూబ్లీహిల్స్ డీఐ

బంజారాహిల్స్, మే 20: జూబ్లీహిల్స్‌లోని ఓ డాక్టర్ ఇంటిలోకి పట్టపగలే ప్రవేశించి.. భారీ చోరీకి పాల్పడిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీఐ మధుసూదన్ కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 52లోని హెచ్ఎంటీవీ ఆఫీసుకు ఎదురుగా ఉన్న ఫ్లాట్ నం.1061లో డాక్టర్ అశోక్‌కుమార్ అలీం చందానీ ఉంటున్నారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో రోజూ ఉదయం తాళం వేసి, రాత్రి ఇంటికి వస్తున్నారు. ఈ నెల 17న ఇంటికి వచ్చి చూడగా.. అల్మారాలో నుంచి రూ.25 లక్షల నగదు, రెండు తులాల బంగారం, 50 గ్రాముల వెండి కాయిన్ చోరీకి గురైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు చోరీకి పాల్పడిన వ్యక్తిని గుర్తించారు. నారాయణపేట జిల్లా ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన శివకుమార్(20) ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. ఎనిమిది నెలల కిందట కారును కొనుగోలు చేసిన శివకుమార్.. గత నెల 24 నుంచి ఈ నెల 8 వరకు జూబ్లీహిల్స్ రోడ్ నం.52లోని హెచ్ఎంటీవీలో కారును ఎంగేజ్‌కు పెట్టాడు. ఆఫీసు వద్ద ఉన్న సమయంలో ఎదురుగా ఉన్న 1061 ఫ్లాట్ నంబర్‌లో డాక్టర్ అశోక్‌కుమార్ ఒంటరిగా ఉన్నట్లు గుర్తించి, చోరీ చేసేందుకు రెక్కీ నిర్వహించాడు. రోజంతా డాక్టర్ ఇంట్లో ఎవరూ ఉండరని గుర్తించిన శివకుమార్.. ఈ నెల 17న పక్కంటి ప్రహరీ పైనుంచి లోనికి ప్రవేశించాడు. టెర్రస్ మీదుగా వెళ్లి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా, చోరీ సొత్తులో నుంచి కొంత డబ్బును ఖర్చు చేసిన శివకుమార్.. కారులో సొంతూరైన నారాయణపేటకు వెళ్తున్నట్లు గుర్తించిన జూబ్లీహిల్స్ పోలీసులు సినీ ఫక్కీలో అతడి వాహనాన్ని చేజ్ చేశారు. నారాయణపేటకు చేరుకోగానే అక్కడి పోలీసుల సహకారంతో రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు పెట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.23.70 లక్షల నగదుతో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. సోమవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుడిపై గతంలో కూడా మాదాపూర్ పీఎస్‌లో రెండు కేసులు ఉన్నాయని, జైలుకు కూడా వెళ్లివచ్చాడని తేలింది.

### కరెంట్ షాక్‌తో కార్మికుడి మృతి

శేరిలింగంపల్లి, మే 20 : ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. గచ్చిబౌలి పోలీసుల కథనం ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన ఆనంద్‌బాబు(32) కొండాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో రూపాయి బిల్లు ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కొండాపూర్ రాఘవేంద్రకాలనీ సీ బ్లాకులోని అర్జున్ హోమ్స్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని గ్రూపులో మెసేజ్ పెట్టారు. ఆనంద్ బాబు సోమవారం రాత్రి అర్జున్ హోమ్స్‌కు వెళ్లి ఎల్‌అండ్‌టీ లైన్ సరఫరా అయ్యే స్విచ్‌బోర్డులో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆనంద్ బాబు కేవలం మీటర్ రీడింగ్ మాత్రమే చేయాల్సి ఉండగా.. సంబంధం లేని పనులు చేయించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మృతుడు కుటుంబసభ్యులు కొండాపూర్ ఏరియా దవాఖాన వద్ద ఆందోళన చేశారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రెండు గంటల్లో మీ ఫోన్ బ్లాక్ అవుతుంది

- తెలుసుకోవాలంటే 9 నొక్కండి
- మనీ లాండరింగ్ కేసు నమోదైంది
- సెటిల్ చేసుకో.. లేదంటే అరెస్టు
- నయా పంథాలో సైబర్ దోపిడీ

సిటీబ్యూరో, మే 20(నమస్తే తెలంగాణ): మీ ఫోన్ రెండు గంటల్లో బ్లాక్ అవుతుంది.. కస్టమర్ కేర్‌కు మీరు కనెక్ట్ అయి సమస్య తెలుసుకోవాలంటే 9 నంబర్ నొక్కండి.. అంటూ ఫోన్లు వస్తున్నాయి. 9 నంబర్ నొక్కగానే.. ఒక టోల్‌ఫ్రీ నంబర్‌కు కనెక్ట్ అవుతుంది.. మీ ఫోన్ నంబర్‌తో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి.. ఉత్తరప్రదేశ్ లక్నోలో మీపై కేసు నమోదయ్యిందంటూ చెబుతారు.. ఈ సమాచారం నిజమని నమ్మిన కొందరు భయపడుతున్నారు. మరికొందరు అనుమానం వచ్చి ఫేక్ అనుకుంటున్నారు. ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ సరఫరా అవుతుంటే మీ ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ దొరికింది.. మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందంటూ లక్షలు, కోట్ల రూపాయలు దోచేస్తున్న సైబర్‌నేరాళ్లు.. అదే మోసాన్ని ఇప్పుడు కొత్త తరహాలో మొదలు పెట్టారు. సైబర్‌నేరగాళ్లు ప్రతి రోజు వందల సంఖ్యలో ప్రజలకు కాల్స్ చేస్తూ మోసం చేసేందుకు స్కెచ్ వేస్తున్నారు. ఫోన్ లిఫ్ట్ చేయకపోతే వాట్సాప్ నంబర్‌కు యూపీ, ఢిల్లీకి చెందిన పోలీసు అధికారి ఫొటోను డీపీగా పెట్టి.. ఫోన్ నంబర్‌ను పంపిస్తున్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేయండి.. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.. ఈ వివరాలు చూసుకోండి.. అంటూ .ఏపీకే ఫైల్స్‌ను పంపిస్తున్నారు.

### నమ్మితే... నట్టేట ముంచేస్తారు..

పోలీసులు ఫోన్ చేశారు.. మనం మాట్లాడకపోతే ఇబ్బంది పెడుతారనే భయంతో కొందరు నిజమని నమ్మేస్తున్నారు. మీ ఫోన్ నంబర్ బ్లాక్ అవుతుందనే మెసేజ్‌లను సర్వీస్ ప్రొవైడర్లు పంపరు. ఒకవేళ అనుమానం ఉంటే, మీ సిమ్ కార్డుకు సంబంధించిన నెట్‌వర్క్ ప్రొవైడర్ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి అనుమానాన్ని నివృత్తి చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. గుర్తు తెలియని ఫోన్ నంబర్ల నుంచి వాట్సాప్ నంబర్‌కు వచ్చే మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించ వద్దని పోలీసులు చెబుతున్నారు.

### బ్యాంకు ఖాతాలు తెరిచి..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటంతో మీ ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశామని, మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందని భయపెడుతూ ఓ బాధితుడికి సైబర్‌నేరగాళ్లు ఫోన్ చేశారు. లక్నోలోని అలామ్‌బాగ్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. మీ ఫోన్ నంబర్, ఆధార్ కార్డుతో ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐలో బ్యాంకు ఖాతాలు తెరిచారు. అందులో మనీ లాండరింగ్ జరిగింది.. మీపై ఫెమ, ఎఫ్ఎంఎల్ఏ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయని, వెంటనే రూ. 3.05 లక్షలు డిపాజిట్ చేయాలని, లేదంటే అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. దీనిపై అనుమానం వచ్చి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీఎస్‌లో కేసు నమోదైంది. ఇలాగే, రెండు రోజుల కిందట ఓ వ్యక్తికి వచ్చిన బెదిరింపు కాల్‌తో రూ.4 లక్షలు మోసపోయాడు. ఇటీవల ఈ కేసులు పెరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు చేసే ఫోన్లకు బయపడవద్దని, అనుమానం ఉంటే వెంటనే తెలుపాలంటూ పోలీసులు సూచిస్తున్నారు.

### పది నిమిషాల్లో.. రెండు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు

వెంగళరావునగర్, మే 20: బ్లాక్ డ్రెస్, ముఖాలకు మాస్కులు ధరించి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు 10 నిమిషాల వ్యవధిలోనే రెండు చోట్ల సెల్‌ఫోన్లు లాక్కొని పారిపోయారు. ఎస్ఆర్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. బెంగళూరుకు చెందిన హోటల్ ఉద్యోగి పి.రాజు సోమవారం ఉదయం 5 గంటలకు బల్కంపేట రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా.. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు అతడి చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. మరో ఘటనలో.. అమీర్‌పేట వెల్‌నెస్ దవాఖాన వద్ద ప్రైవేటు ఉద్యోగి సురేశ్ నడుచుకుంటూ వెళ్తుండగా.. బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు అతడి చేతిలో ఉన్న సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. దీంతో బాధితులు ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### నకిలీ పాస్‌పోర్టు కేసులో మహిళ రిమాండ్

నాంపల్లి కోర్టులు, మే 20 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు కేసులో 25వ నిందితురాలిగా తమిళనాడులోని తిరువళ్లూర్‌కు చెందిన మహిళ వరునియా తిరువణ్ణపుక్కరాసును సీఐడీ అధికారులు అరెస్టు చేసి, 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చగా, 14 రోజుల రిమాండ్ విధించి చంచల్‌గూడ మహిళా కారాగారానికి తరలించారు. ఆమె తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌కు సోమవారం సీఐడీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. పాస్‌పోర్టు ఏజెంట్ మురళీధరన్ అలియాస్ మురళీతో ఏర్పడిన పరిచయంతో చెన్నైకి చెందిన ఏజెంట్ పర్తిబన్ ద్వారా ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్, ఓటరు గుర్తింపు కార్డుతోపాటు విద్యుకు సంబంధించిన పత్రాలను సైతం ఆమె పొందారు. ఈ పత్రాలన్నింటినీ జతచేసి ప్రధాన నిందితుడు సత్తార్‌తో పాటు అతడి అనుచరుల సహాయంతో ఆమె భారత్ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నది. భారత జాతీయత కలిగిన పాస్‌పోర్టు పొందెందుకు (ఏ1 నుంచి ఏ23) ఆమె 2 లక్షల రూపాయలు చెల్లించింది. ఈ కేసులో ఏ1 నుంచి ఏ23 వరకు ఉన్న నిందితులందరూ కలిసి నకిలీ పాస్‌పోర్టు తయారు చేసే ప్రక్రియను పూర్తి చేశారు. తద్వారా ఆమెకు భారత పాస్‌పోర్టు లభించింది. నకిలీ పత్రాలతోపాటు చిరునామా ఇ.నం.7-1-302-17, జి1, యుషిత రెసిడెన్సీ, బీకే గూడ, ఎస్ఆర్‌నగర్‌ను సైతం ఫేక్‌గా నమోదు చేశారు. నకిలీ పత్రాల ఆధారంగా పాస్‌పోర్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. భారత్ పాస్‌పోర్టు లభించడంతో ఆమె వీసాతో విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నదని, నకిలీ పత్రాలతో చాలా సంఖ్యలో పాస్‌పోర్టులో పొందారంటూ అధికారులు కోర్టులో దాఖలు చేసిన కౌంటర్‌లో పేర్కొన్నారు. నిందితురాలు బెయిల్‌పై విడుదలైతే నకిలీ పత్రాల ద్వారా విదేశాలకు వెళ్లే అవకాశం ఉన్నదని వివరించారు.

# అక్రమాస్తుల కేసులో.. బెయిల్‌పై ముగిసిన వాదనలు

### నేటికి తీర్పును రిజర్వు చేసిన ఏసీబీ కోర్టు

నాంపల్లి కోర్టులు, మే 20 (నమస్తే తెలంగాణ): హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణకు చెందిన ముగ్గురు బినామీల గోదవర్తి సత్యనారాయణమూర్తి అలియాస్ జీఎస్ఎన్ మూర్తి, పెంట భరత్‌కుమార్, పెంట భరణీకుమార్‌ల తరపున దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సోమవారం ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. గత నెల 23న ఏసీబీ కోర్టు వారికి రిమాండ్ విధించింది. 27 రోజులుగా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారని, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని నిందితుల తరపున న్యాయవాది కోర్టుకు విన్నవించారు. బెయిల్ మంజూరు చేయరాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ముగ్గురిపై అధికంగా ఆస్తులను కొనుగోలు చేసినట్టు ఆధారాలు, పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. బెయిల్‌పై విడుదలైతే సాక్షులను, సాక్ష్యాధారాలను తారుమారు చేసే అవకాశం ఉన్నదన్నారు. ఆ ముగ్గురు నిందితులు రిమాండ్ ఖైదీలుగా చంచల్‌గూడ కారాగారంలో కొనసాగుతున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా శివబాలకృష్ణ అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు బినామీ పేర్లపై ఆస్తులను రిజిస్టర్ చేశారంటూ కౌంటర్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా ముగ్గురు బినామీలుగా నమోదైన నిందితులపై ఎన్నో భూములను కొనుగోలు చేసినట్టు అధికారులు ఆధారాలను సేకరించారు. అక్రమాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను రిమాండ్ కేసు డైరీలో వివరించినట్టు పీపీ కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల తరపున వాదనలు విన్న కోర్టు మంగళవారానికి తీర్పును రిజర్వు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రత్యేక మార్చురీ ఏర్పాటు చేయాలి



*గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావుతో సమావేశమైన మర్రి శశిధర్‌రెడ్డి*

బన్సీలాల్‌పేట, మే 20: గుర్తు తెలియని మృతదేహాలను తీసుకొచ్చి మార్చూరీలో పెట్టడంతో వచ్చే దుర్వాసనతో చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కారానికి నగర శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా మార్చురీలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. గాంధీ దవాఖాన మార్చురీలో నుంచి వస్తున్న కుళ్లిపోయిన మృతదేహాల దుర్వాసన భరించలేకపోతున్నామని పద్మారావునగర్‌లోని అభినవనగర్ కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆయన 'గాంధీ' సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావును కలిశారు. సమస్యపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పోలీసులు గుర్తు తెలియని మృతదేహాలను తీసుకువచ్చి, మార్చురీలో భద్రపరుస్తారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటిని మూడు రోజుల పాటు మార్చురీలోనే భద్రపరచాల్సి ఉంటుందన్నారు. అప్పటికే అవి కుళ్లిపోయిన స్థితిలో ఉంటాయని, వాటి నుంచి దుర్వాసన వస్తుందన్నారు. కుళ్లిన మృతదేహాలను ఇక్కడ పెట్టవద్దని పలుమార్లు తాము ప్రభుత్వాన్ని కోరామని చెప్పారు. గాంధీ దవాఖానలోని మార్చురీకి ప్రతి రోజు 15 నుంచి 20 మెడికో లీగల్ కేసులకు సంబంధించిన మృతదేహాలు వస్తుంటాయన్నారు. అదేరోజు లేదా మరుసటి రోజు వాటిని ఫోరెన్సిక్ విభాగం ప్రొఫెసర్లు పోస్ట్ మార్టమ్ నిర్వహించి, అంత్యక్రియల కోసం మృతుల బంధువులకు అప్పగిస్తారని తెలిపారు. అనంతరం శశిధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలో మూడు చోట్ల మార్చురీలను ఏర్పాటు చేసి, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తాను సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలతో కలిసి పోరాడుతామని తెలిపారు. బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, చంద్రపాల్‌రెడ్డి, రాజీవ్ దేశ్‌పాండే, హరినాథ్‌నాయి, శివలింగం, ఈశ్వర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో చుడీదార్ గ్యాంగ్ హల్‌చల్

### మహిళల వేషధారణలో దొంగతనాలు.. మహిళలా..? పురుషులా..? పోలీసుల ఆరా

### సిటీలో సర్వత్రా చర్చనీయాంశంగా ఎస్ఆర్‌నగర్ చోరీ ఘటన

సిటీబ్యూరో, మే 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో గతంలో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్ చేసింది. నేడు చుడీదార్‌తో కూడిన బుర్కా గ్యాంగ్ హల్‌చల్ చేస్తోంది.. ఆడవారి వేషంలో అపార్టుమెంట్లలోకి చొరబడి.. తాళం వేసి ఉన్న ఇండ్లను లూటీ చేస్తున్నారు. ఈ కొత్త తరహా నేరం హైదరాబాద్‌లోని ఎస్ఆర్‌నగర్ ఠాణా పరిధిలో ఉన్న జెక్ కాలనీలో ఆదివారం జరిగిన విషయం తెలిసిందే. జెక్ కాలనీలోని ఆకృతి ఆర్కేడ్‌లో ఉన్న 502 ఫ్లాట్‌కు తాళం వేసి ఉండటంతో.. తాళాలు పగలగొట్టిన చుడీదార్ గ్యాంగ్ ఆ ఇంట్లో నుంచి నగదు, నగలు అపహరించుకుపోయింది. నగరంలో తిరిగి రోజు రోజుకూ దొంగతనాలు, స్నాచింగ్‌లు పెరిగిపోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో స్నాచింగ్, దొంగతనాలను పూర్తిస్థాయిలో కట్టడిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నేరాల కట్టడికి చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల దొంగతనాలు, స్నాచింగ్‌లు పెరగడమే ఇందుకు నిదర్శనం. ఎస్ఆర్‌నగర్‌లోని అపార్టుమెంటులో చుడీదార్ ధరించి ఒకరు బుర్కా, మరొకరు ముఖానికి స్కార్ఫ్ కట్టుకొని చొరబడ్డారు. దొంగలు అపార్టుమెంటులో తిరిగిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అయితే, మగవాళ్లే ఆడవారి దుస్తులు వేసుకొని వచ్చి ఉంటారా..? ఆడవాళ్లే వచ్చారా..? అనే అంశంపై పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నారు. మగవాళ్లే ఆడవాళ్ల దుస్తుల్లో వచ్చి దొంగతనాలు చేసేందుకు ఎక్కువ అవకాశం ఉన్నదని ఎస్ఆర్‌నగర్ పోలీసులు చెబుతున్నారు. ఎస్ఆర్‌నగర్‌లో చుడీదార్ గ్యాంగ్ చోరీకి పాల్పడిన ఘటనను ఇప్పుడు నగర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆడవాళ్ల వేషధారణతో దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. మహిళల దుస్తులు ధరించడం వల్ల దొంగతనం చేయడం ఈజీ అవుతుందని, అపార్టుమెంటులోకి కూడా ఈజీగా ప్రవేశించేందుకు అవకాశం ఉంటుందని, ఎవరికీ అనుమానం రాకుండా కొత్త తరహాలో దొంగతనాలు చేస్తున్నారని, ఈ గ్యాంగును గుర్తించి పట్టుకునేందుకు నిఘా పెట్టామని పోలీసులు చెబుతున్నారు.

## తప్పుడు ప్రచారం.. పోలీసులకు ఫిర్యాదు

బాలానగర్, మే 20: బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో అక్రమాలు జరిగాయంటూ తప్పుడు ప్రచారం చేసిన ఆ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, పలు యూట్యూబ్ చానళ్లపై బాలానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు బాలానగర్ మైక్రోస్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్నేండ్ల కిందట బాలానగర్ మైక్రో స్మాల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి పారిశ్రామిక రంగం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక అసోసియేషన్‌కు కొంతకాలంగా దూరంగా ఉంటూ, అసోసియేషన్ కార్యకలాపాలకు హాజరుకాకుండా ఉంటున్న జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డిని అసోసియేషన్ నియమావళి ప్రకారం సభ్యుల ఏకాభిప్రాయం మేరకు తొలగించామన్నారు. ఇది జీర్ణించుకోలేని మాజీ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి అసోసియేషన్‌లో అక్రమాలు జరిగాయని, 15 కోట్ల స్కాం జరిగిందంటూ పలు యూట్యూబ్ చానళ్లకు చెప్పి తప్పుడు ప్రచారం చేశాడని వివరించారు. దీంతో వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు పలు యూట్యూబ్ చానళ్లపై కూడా బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### PACKERS & MOVERS



★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

### GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

### BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు. అగ్రిమెంట్ కలదు. ఆఫీస్ అడ్రస్: నాగోల్ ఎక్స్ రోడ్. 9381721590. NT-339503

### PLOT FOR SALE

★6,50,000/- రూ.లకే 242 చ.గ.। 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లవెట్ట, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం।। Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585. NT-327644

★కే।। 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

### రెసిడెన్షియల్ ప్లాట్లు

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

### LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

### HOUSES AND FLATS

★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-327640

### WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

★Pranathi Electronics Company immediately hiring Junior Accountant Tally, Accounts, MS Office. Ph: 9391089869. NT-97379

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663. NT-327714-AII

### CHANGE OF NAME

★I, BAZZURLA ASWATHA NANDA SATYANARAYANA, S/o. Bazzurla Satyanarayana, R/o. Plot No. 1722, Flat No. 101, Sri Sai Maruthi Nivas, INCOIS Road, Kakatiya Hills Junction, Pragathi Nagar, JNTU, Quthbullapur, Medchal-Malkajgiri Dist., Telangana-500 090. Changed My Name as BAZZURLA ASHWATHANANDA. NT-327715

### LOST

★I, KESAVARAPU VENKATA NAGA HYMAVATHI, D/o. Venkata Surya Subba Rao, R/o. H.No. Plot No. 2, Road No.3, Bhagya Nagar Colony, Karmanghat Village, Saroornagar Mandal, Rangareddy District-500 035. Lost My M.Pharmacy Original Degree Memo from not delivered to My Home Address. So, I Request you please Contact if found: 9573159396. NT-328345

★I, PADALA MURALIDHAR REDDY, Lost My Passport No: U0063684 while traveling from Koti to Kothapet. If found, please Contact: 8125897787. NT-340443

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST excluded) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
అమ్మపల్లి, సత్తుపల్లి : 9182777202 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125

Cell: 9848077857



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | Syndicate

హైటెక్ అగ్రి ఫైనాన్స్, హైదరాబాద్, డోర్ నం. 4-1-954, కెనరా బ్యాంక్ బిల్డింగ్, 2వ అంతస్తు, అబిడ్స్, హైదరాబాద్-500001
ఫోన్ నం. 040-23438636/637 ఇ-మెయిల్: cb2402@canarabank.com

**అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ లీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన